క్లుప్తంగా

మొక్కలు నాటాలి

మధిర: మానవ మనుగడ కోసం ప్రతి ఒక్కరూ మొక్కలు నాటాలని సామాజిక సేవకుడు హెల్త్ సూపర్‌వైజర్ లంకా కొండయ్య కోరారు. మధిర వాసవీ క్లబ్ జోన్ చైర్మన్ గుండా లక్ష్మీ సింధూర ఆధ్వర్యంలో తయారుచేసిన సీడ్ బాల్స్‌ను లంకా కొండయ్య శనివారం తొండల గోపవరం, తొర్లపాడు, దెందుకూరు గ్రామాల పరిధిలోని ప్రజలకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. మట్టి ఉండల మధ్యలో రకరకాల విత్తనాలు పెట్టి తయారుచేసిన సీడ్ బాల్స్‌ను ప్రజలకు పంపిణీ చేసి వాటిని నాటడంతో పాటు మొక్కలు పెరిగే వరకు తగిన జాగ్రత్తలు చేపట్టాలని సూచించారు. పొలం గట్లపై, జనావాసాల మధ్య ఖాళీ స్థలాల్లో, వాగులు, చెరువులు పక్కన సీడ్ బాల్స్‌ను చల్లాలని కోరారు.

సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలి

సత్తుపల్లిరూరల్: హమాలీలకు సంక్షేమ చట్టాన్ని అమలు చేయాలని ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షుడు నిమ్మటూరి రామకృష్ణ కోరారు. శనివారం సత్తుపల్లిలో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ సమావేశంలో నాయకులు తడికమళ్ల యోబు, రాము, వెంకటేశ్వరరావు, అప్పారావు, పుల్లయ్య, శ్రీనివాసరావు, రామకృష్ణ, ప్రసాద్, తిరుపతిరావు పాల్గొన్నారు.

ఘనంగా అయ్యప్ప మహా పడిపూజ



పడిపూజ నిర్వహిస్తున్న అయ్యప్ప భక్తులు

బోనకల్: మండలంలోని చిరునోముల గ్రామంలో శనివారం అయ్యప్పస్వామి పడిపూజ ఘనంగా జరిగింది. రావుట్ల సత్యనారాయణ స్వామి, మెట్టెల గురుస్వామి ఆధ్వర్యంలో పడిపూజ, అభిషేకం వైభవంగా జరిపారు. అరటి బోదలతో గుడిని నిర్మించి పంచామృతాభిషేకాలతో కలశపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

అయ్యప్ప మాలధారుల ఇరుముడి

కారేపల్లి: మండలంలోని భాగ్యనగర్ తండా ఆంజనేయస్వామి సన్నిధిలో అయ్యప్ప మాలధారుల ఇరుముడి కార్యక్రమం శనివారం నిర్వహించారు. కిషన్ గురుస్వామి ఆధ్వర్యాన మాలధారులకు ఇరుముడి కట్టారు. వారు శబరిమలై వెళ్తుండగా.. అవసరమైన సరుకులు, వస్తువులను స్థానికులు అందించారు.

సోలార్‌తో 400 యూనిట్ల విద్యుత్ ఆదా

తల్లాడ: సూర్యఘర్ బిజిలియోజన(సోలార్) వాడకం వల్ల విద్యుత్ బిల్లులు 400 యూనిట్ల వరకు ఆదా అవుతాయని తల్లాడ ఎస్‌బీఐ మేనేజర్ ఎం.ఫణికుమార్ అన్నారు. తల్లాడ రైతు వేదికలో శనివారం జరిగిన వినియోగదారుల అవగాహన సదస్సులో ఆయన మాట్లాడారు. ఈ పథకం ద్వారా ఎస్‌బీఐ రూ.2,00,000లు 7శాతం వడ్డీ(0.58పైసలు) వడ్డీతో రుణం ఇస్తుండగా రూ.78,000 సబ్సిడీ వర్తిస్తుందని పేర్కొన్నారు. కార్యక్రమంలో ఎంఈఓ దామోదరప్రసాద్, విష్ణుమోహన్‌రావు, ఫీల్డ్ ఆఫీసర్ శ్రీనివాస్, బ్యాంక్ సిబ్బంది పాల్గొన్నారు.

యూనియన్ బ్యాంక్‌లో రూ.కోటి ఇన్సూరెన్స్

సత్తుపల్లిరూరల్: యూనియన్ బ్యాంక్‌లో సూపర్ శాలరీ అకౌంట్ కలిగిన ఆర్టీసీ ఉద్యోగులకు రూ.కోటి ఇన్సూరెన్స్ అమలవుతుందని సత్తుపల్లి యూనియన్ బ్యాంక్ మేనేజర్ ఎ.సురేష్ అన్నారు. సత్తుపల్లి ఆర్టీసీ డిపోలో శనివారం జరిగిన ఉద్యోగుల సమావేశంలో మాట్లాడారు. ఈ అకౌంట్‌తో పాటు యూబీఐ రూపే కార్డు కూడా కలిగి ఉంటే అదనంగా మరో రూ.15 లక్షలు ప్రమాద బీమా ఇన్సూరెన్స్ వర్తిస్తుందన్నారు. సమావేశంలో బ్యాంక్ అసిస్టెంట్ మేనేజర్ సాయి ప్రశాంత్, డీఎం యు.రాజ్యలక్ష్మి, సూపర్‌వైజర్లు, ఉద్యోగులు పాల్గొన్నారు.

మహాసభలను జయప్రదం చేయాలి

బోనకల్: నల్గొండలో జరిగే టీఎస్ యూటీఎఫ్ రాష్ట్ర మహా సభలను జయప్రదం చేయాలని యూటీఎఫ్ జిల్లా కార్యదర్శి గుగులోత్ రామకృష్ణ కోరారు. శనివారం మండల కేంద్రంలో యూటీఎఫ్ రాష్ట్ర 6వ మహాసభకు సంబంధించిన పోస్టర్లను ఆవిష్కరించి మాట్లాడారు. కార్యక్రమంలో సంఘ నాయకులు సద్దాబాబు, సౌభాగ్యలక్ష్మి, నరసింహారావు, కోటేశ్వరరావు, ప్రమీళ, సరస్వతి తదితరులు పాల్గొన్నారు.

పాఠశాలకు కుర్చీలు వితరణ

తల్లాడ: మండలంలోని అన్నారుగూడెం ఉన్నత పాఠశాలకు సీతారత్నం చారిటబుల్ ట్రస్ట్ 15 కుర్చీలను శనివారం వితరణగా అందించారు. ఈ సందర్భంగా ఎంఈఓ మాట్లాడుతూ.. సీతారత్నం ట్రస్ట్ ఆధ్వర్యంలో పాఠశాలలు, అంగన్‌వాడీ కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలకు చేయూతనందిస్తున్నట్లు తెలిపారు. ట్రస్ట్ ప్రతినిధి సరోజిని, ఉపాధ్యాయులు సీహెచ్.గిరిజా రాణి, బి.శారదాదేవి, పి.సనత్‌కుమార్, ఎస్.రామారావు, ఎస్‌కె.లాల్‌సయ్యద్, రత్నకుమారి, విద్యాధర్, ఇమ్మానియేల్, రామక్రిష్ణ పాల్గొన్నారు.



అమ్మకానికి ఉన్న వివిధ రకాల క్రిస్మస్ స్టార్లు

క్రిస్మస్ సందడి..

స్టార్లు, అలంకరణ దండలకు గిరాకీ



క్రిస్మస్ ట్రీలు



శాంతాక్లాజ్ బొమ్మలు



మార్కెట్‌లో సిద్ధంగా ఉన్న అలంకరణ వస్తువులు

సత్తుపల్లిటౌన్: క్రిస్మస్ స్టార్లు వచ్చేశాయి.. ఈ నెల 25వ తేదీన క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకొని క్రీస్తు రాకను స్వాగతిస్తూ ఇళ్లపై క్రిస్మస్ స్టార్లు ఏర్పాటు చేసేందుకు క్రైస్తవులు ఆసక్తి చూపిస్తున్నారు. దీంతో మార్కెట్లో వివిధ రకాల క్రిస్మస్ స్టార్లు ఆకర్షణీయంగా ఉన్నాయి. వీటితో పాటు చర్చిలు, ఇళ్లల్లో క్రిస్మస్ అలంకరణ కోసం వివిధ రకాల చెంకీ దండలు, క్రిస్మస్ తాతా బొమ్మలు, క్రిస్మస్ ట్రీలు, వివిధ రకాల అలంకరణ వస్తువులకు గిరాకీ పెరిగింది. అదే విధంగా నూతన వస్త్రాలు కొనుగోళ్లతో వస్త్ర దుకాణాలు రద్దీగా మారాయి. పిండి వంటలు చేసేందుకు కిరాణా సామగ్రి కొనుగోళ్లతో సందడి నెలకొంది.

క్రీస్తు రాక కోసం..



ఏసుక్రీస్తు శాంతిని స్థాపించటానికి భూలోకానికి వచ్చి ప్రజలను రక్షించేందుకు ప్రాణాన్ని పనంగా పెట్టారు. ఆయన రాకను స్వాగతిస్తూ ప్రతి ఇంటా స్టార్లు ఏర్పాటుతో పాటు కేక్‌లు కట్ చేయటం, సేవా కార్యక్రమాలతో పండుగ సంబురాలు జరుపుకుంటారు.

– అలవాల కరుణాకర్, పాస్టర్, సత్తుపల్లి

తెల్లవారుజాము నుంచే..



క్రిస్మస్ పర్వదినాన్ని జరుపుకునేందుకు ఏర్పాట్లు పూర్తి అయ్యాయి. ఈ నెల 25 తెల్లవారుజాము నుంచే ప్రత్యేక ప్రార్థనలు చేస్తాం. బైబిల్ మిషన్ చర్చిల్లో పేదలకు నూతన వస్త్రాలు పంపిణీ, అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తాం.

– బేతంపూడి వరప్రసాద్, పాస్టర్, సత్తుపల్లి

'ఇందిరమ్మ' సర్వేకు సహకరించాలి

సత్తుపల్లిటౌన్: ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఎంపిక కోసం సిబ్బంది నిర్వహిస్తున్న సర్వేకు ప్రజలు సహకరించాలని మున్సిపల్ చైర్మన్ కూసంపూడి మహేష్ అన్నారు. శనివారం సత్తుపల్లిలో నిర్వహించిన కౌన్సిల్‌లో ప్రవేశపెట్టిన పలు తీర్మానాలను కౌన్సిల్ ఆమోదం తెలిపింది. ఈ సమావేశంలో కమిషనర్ మందా రవిబాబు, మేనేజర్ మైసా శ్రీనివాస్, కౌన్సిలర్లు ఎస్‌కె చాంద్‌పాషా, అమరవరపు విజయనిర్మల, కంటే నాగలక్ష్మి, అద్దంకి అనీల్, నాగుల్‌మీరా, జమలమ్మ, రఘు, సలీమాఖాతూన్, భవాని, అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.



మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ మహేష్

నాగులవంచలో ధ్యాన దినోత్సవం



ధ్యానం చేస్తున్న విద్యార్థులు

చింతకాని: మండలంలోని నాగులవంచ శ్రీ ఆదర్శ విద్యాలయంలో ప్రపంచ ధ్యాన దినోత్సవ కార్యక్రమాన్ని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ బోడేపూడి కిరణ్ మాట్లాడుతూ.. ధ్యానం వల్ల విద్యార్థుల్లో ఆలోచన శక్తి పెరుగుతుందన్నారు. విద్యార్థులచే ధ్యానం చేయించారు. కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ చావా అరుణ్‌కుమార్, ఉపాధ్యాయులు రేణుక, శ్రీనివాస్, గోపీచంద్, ప్రశాంతి, పార్వతి, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

ముగిసిన ఉచిత యోగా శిక్షణ

పెనుబల్లి: పెనుబల్లి ఆర్యవైశ్య కల్యాణ మండపంలో మూడు రోజుల పాటు నిర్వహించి ఉచిత యోగా, ధ్యాన శిక్షణా తరగతులు శనివారంతో ముగిశాయి. శనివారం అంతర్జాతీయ ధ్యాన దినోత్సవం సందర్భంగా శ్రీరామచంద్రమిషన్ సభ్యులు ఎంఎస్ఎన్‌వీ రమణ, శ్రీనివాసరెడ్డి, జ్యోతి, సుస్మిత పద్మావతి అవగాహన కల్పించారు. ఆదియోగి పరమేశ్వర యోగ అకాడమీ గురువు రామకృష్ణ యోగాభ్యాసాలు, ప్రాణాయాములు చేయించారు. ఉచిత యోగ శిక్షణ తరగతులకు హాజరైన ప్రజలు సత్తుపల్లి శ్రీ రామచంద్ర మిషన్ హార్ట్‌ఫుల్ నెస్ సంస్థ వారిని ఘనంగా సన్మానించారు.

అమిత్‌షాపై చర్యలు తీసుకోవాలి



వైరాలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులు అర్పిస్తున్న సీపీఎం నాయకులు

వైరా: రాజ్యాంగ నిర్మాత అంబేడ్కర్‌ను అవమానపరిచే విధంగా వాఖ్యలు చేసిన కేంద్ర హోం మంత్రి అమిత్‌షాను తక్షణమే బర్తరఫ్ చేయాలని సీపీఎం వైరా డివిజన్ కార్యదర్శి భూక్యా వీరభద్రం డిమాండ్ చేశారు. శనివారం సీపీఎం వైరా పట్టణ, రూరల్ కమిటీల ఆధ్వర్యంలో స్థానిక రింగ్‌రోడ్డుసెంటర్ నుంచి అంబేడ్కర్ విగ్రహం వరకు ర్యాలీ నిర్వహించి అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. పార్టీ పట్టణ కార్యదర్శి చలపతిరావు, జిల్లా కమిటీ సభ్యుడు సుధాకర్, మచ్చామణి పాల్గొన్నారు.

కొణిజర్ల: అమిత్‌షా వాఖ్యలకు నిరసనగా కొణిజర్లలో సీపీఎం మండల కమిటీ ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహం వద్ద నిరసన ప్రదర్శన చేశారు. సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు తాళ్లపల్లి కృష్ణ , మెరుగు సత్యనారాయణ, పార్టీ మండల కార్యదర్శి కుటుంబరావు, కృష్ణయ్య, శ్రీనివాసరావు, కృష్ణార్జునరావు, అఫ్జల్, దానయ్య, గోపయ్య పాల్గొన్నారు.

కారేపల్లి: మండల కేంద్రంలోని అంబేడ్కర్ విగ్రహం వద్ద సీపీఎం, సీపీఐ ఎంఎల్ డెమోక్రసీ, మాస్ లైన్ పార్టీ ఆధ్వర్యాన శనివారం అమిత్‌షా దిష్టి బొమ్మను దహనం చేశారు.

మధిర: మండలంలోని స్థానిక కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో నిర్వహించిన అఖిలపక్ష సమావేశంలో సీపీఎం డివిజన్ కార్యదర్శి మడుపల్లి గోపాలరావు పాల్గొని మాట్లాడారు. ఈ నెల 22న మధిర పట్టణంలోని తెలంగాణ విగ్రహం నుంచి మెయిన్ రోడ్డు మీదుగా అంబేడ్కర్ సెంటర్ వరకు నిర్వహించే నిరసన కార్యక్రమాన్ని నాయకులు, అభిమానులు విజయవంతం చేయాలన్నారు.

నేడు అఖిల పక్షం ఆధ్వర్యంలో నిరసనలు..

సత్తుపల్లిరూరల్: అమిత్‌షా చేసిన వ్యాఖ్యలపై అఖిలపక్షం ఆధ్వర్యంలో ఆదివారం ఉదయం 9 గంటలకు నిరసన కార్యక్రమాలు నిర్వహించబడతాయని నాయకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.

ఖో-ఖో పోటీల్లో మహిళా జట్టు ప్రతిభ

ఎర్రుపాలెం: జిల్లాస్థాయి సీఎం కప్ పోటీల్లో భాగంగా ఖమ్మంలో నిర్వహించిన ఖో-ఖో పోటీలో ఎర్రుపాలెం మహిళా జట్టు ప్రతిభ చూపి ప్రథమ బహుమతి గెలుచుకుంది. వైరా మండలం జట్టుపై ఎర్రుపాలెం జట్టు 3–12 పాయింట్లతో విజయం సాధించింది. గెలుపొందిన క్రీడాకారులను ఎంపీడీఓ బి.సురేందర్, తహసీల్దార్ ఉషా శారద, ఎంఈఓ మురళీ మోహన్‌రావు, క్రీడల దాత కేపీఆర్ అధినేత యరమల పూర్ణచంద్రారెడ్డి అభినందించారు. కార్యక్రమంలో పీడీ జమలయ్య, పీఈటీలు గూడూరు సత్యనారాయణరెడ్డి, నరాల సాంబశివరెడి, అజీమ్ గోపి రెడ్డి, ఫాతిమా తదితరులు అభినందించారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరికి గాయాలు

చింతకాని: మండలంలోని పందిళ్లపల్లి గ్రామ సమీపంలో శనివారం రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురం గ్రామానికి చెందిన గోపి, సాయి యువకులకు తీవ్ర గాయాలైనాయి. వారు ద్విచక్ర వాహనంపై ఆంధ్రప్రదేశ్‌లోని పెనుగంచిప్రోలు వెళ్లి తిరిగి తమ స్వగ్రామానికి వస్తుండగా.. వాహనం అదుపు తప్పి రోడ్డుపై పడింది. ఈ ఘటనలో ఇద్దరికి తల, కాళ్లకు తీవ్ర గాయాలైనాయి. దీంతో చింతకాని ఏఎస్సై వెంపటి వెంకటేశ్వర్లు, బ్లూకోట్ కానిస్టేబుల్ వెంకటేశ్వర్లు క్షతగాత్రులను 108 వాహనం ద్వారా ఖమ్మం ప్రభుత్వాస్పత్రికి తరలించారు.

నేడు విద్యుత్ సరఫరాలో అంతరాయం

సత్తుపల్లి: పట్టణంలోని ఐపీడీఎస్ 33/11 కేవీ సబ్‌స్టేషన్ పరిధిలో ట్రీ కటింగ్ చేయబడుతున్నందున ఆదివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరాలో అంతరాయం ఏర్పడుతుందని ఏఈ శరత్‌బాబు తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని కోరారు.

సీఎంను కలిసిన ఎమ్మెల్యే



సీఎం రేవంత్‌రెడ్డికి వినతిపత్రం ఇస్తున్న ఎమ్మెల్యే

వైరా: వైరా నియోజకవర్గంలో అభివృద్ధి పనులకు నిధులు కేటాయించాలని వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్‌నాయక్ సీఎం రేవంత్‌రెడ్డిని కోరారు. ఈ సందర్భంగా శనివారం హైదరాబాద్‌లో సీఎంకు ఆయన రూ.100 కోట్ల విలువైన పనులతో కూడిన ప్రతిపాదనలు అందించారు. ఈమేరకు సీఎం సానుకూలంగా స్పందించారని ఎమ్మెల్యే తెలిపారు.

ఘనంగా సెమీ క్రిస్మస్ వేడుకలు

మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో..



మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో నాటక ప్రదర్శనలో చిన్నారులు

వైరా: వైరా శాంతినగర్‌లోని మేరీ ఇమ్మాక్యులేట్ పాఠశాలలో శనివారం సెమీ క్రిస్మస్ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన ప్రార్థనలో శాంతినగర్ చర్చి ఫాదర్ జ్వాన్నేసు, క్రీస్తు జ్యోతి డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ ఫాదర్ శ్రీకాంత్‌లు ముఖ్య అతిథులుగా హాజరై క్రిస్మస్ సందేశాన్ని వివరించారు. ఏసు క్రీస్తు జన్మించి లోకానికి శాంతి, సహనాన్ని బోధించారన్నారు. అనంతరం విద్యార్థులు ప్రదర్శించిన క్రిస్మస్ సందేశం నాటకం, క్రిస్మస్ క్యారల్స్, డాన్స్‌లు ఆకట్టుకున్నాయి. ఈ కార్యక్రమంలో కరస్పాండెంట్ సిస్టర్ మీనా, హెచ్‌ఎం సిస్టర్ యమున, సిస్టర్ ప్రదీప, జస్సింత, సుమ, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో..



బాలభారతి విద్యాలయంలో పశువుల పాక వద్ద ఫాదర్ మరియన్న, కరస్పాండెంట్ ప్రవీణ్

తల్లాడ: మండలంలోని పినపాక డాన్‌బోస్కో పాఠశాలలో సెమీ క్రిస్మస్ వేడుకలకు ఇటలీ దేశానికి చెందిన పోలేటైన్ డైరెక్టర్ ఫాదర్ జోసఫ్ కిరణ్ ముఖ్య అతిధిగా హాజరై ప్రసంగించారు. ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన క్రిస్మస్ నాటంకం ఆకట్టుకుంది. అదే విధంగా బాలభారతి విద్యాలయంలో నిర్వహించిన వేడుకల్లో ఫాదర్ మరియన్న హాజరై మాట్లాడారు. విద్యాలయంలో ఏర్పాటు చేసిన పశువుల పాక అందరినీ ఆకట్టుకుంది. కార్యక్రమంలో ఫాదర్ ప్రదీప్‌రెడ్డి, జోసఫ్, రవి, కిరణ్, కరస్పాండెంట్ కోటగిరి ప్రవీణ్ ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

అమ్మపాలెంలోని బీసీ గురుకులంలో..



బీసీ గురుకులంలో..

కొణిజర్ల: మండలంలోని అమ్మపాలెం సమీపంలో గల మహాత్మా జ్యోతీబా పూలే బీసీ గురుకులంలో శనివారం సెమీక్రిస్మస్ వేడుకలను నిర్వహించారు. విద్యార్థులు శాంతాక్లాజ్ వేషధారణలో ఆకట్టుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ షేక్ జాహెదా, ఏటీపీ పద్మజ, డిప్యూటీ వార్డెన్ నరసింహారావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఫాదర్లకు క్రిస్మస్ చెక్కుల పంపిణీ..

క్రిస్మస్ విందుకు హాజరుకండి..



చెక్కులు అందజేస్తున్న తహసీల్దార్ చందర్

బోనకల్: ప్రభుత్వం ఆధ్వర్యంలో ఈ నెల 23న బోనకల్‌లోని దివ్యదయాల్ వృద్ధాశ్రమంలో నిర్వహించే క్రిస్మస్ విందుకు క్రైస్తవ సోదరులందరు హాజరు కావాలని తహసీల్దార్ పున్నం చందర్ కోరారు. శనివారం స్థానిక తహసీల్‌లో పాస్టర్లతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. క్రిస్మస్ వేడుకలకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. అనంతరం ఫాదర్లకు చెక్కులు అందించారు. కార్యక్రమంలో పాస్టర్లు రాజారత్నం, ఎర్నెస్ట్‌పాల్, సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా గణిత దినోత్సవం

గణిత దినోత్సవ వేడుకలను శనివారం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజం జయంతిని పురస్కరించుకొని ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గణితంలో ఆయన సాధించిన ప్రగతిని విద్యార్థులకు వివరించారు. అనంతరం విద్యార్థులకు గణిత రంగవల్లులు, గణిత సమస్యలతో కూడిన మెహందీ, క్విజ్ పోటీలు నిర్వహించి విజేతలకు బహుమతులు అందించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: రామనర్సయ్యనగర్‌లో గణిత రంగవల్లులు దిద్దుతున్న బాల బాలికలు



సత్తుపల్లిటౌన్: గణిత నమూనాలను ప్రదర్శిస్తున్న కేపీఆర్ గౌతమ్ స్కూల్ విద్యార్థినులు

వైఎస్ జగన్ జన్మదిన వేడుకలు

ఏపీ మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి జన్మదిన వేడుకలను శనివారం వైసీపీ నాయకులు, అభిమానులు ఘనంగా నిర్వహించారు. కేక్ కట్‌చేసి బాణసంచా కాల్చి స్వీట్లు పంచి పెట్టారు. పలుచోట్ల ఆయన ఫ్లెక్సీలు ఏర్పాటు చేసి పాలాభిషేకం చేశారు. అనంతరం అయ్యప్ప మాలధారులకు, అంగన్‌వాడీ పిల్లలకు, ఆస్పత్రుల్లో రోగులకు పండ్లు పంపిణీ చేయడంతో పాటు.. దివ్యాంగులకు అన్నదానం చేశారు. పలువురు మాట్లాడుతూ.. రాబోయే రోజుల్లో జగన్ ఏపీ ముఖ్యమంత్రి అవుతారని తెలిపారు. జగనన్న నిండు నూరేళ్ల ఆయురారోగ్యాలతో జీవించాలని ఆకాంక్షించారు.

– సాక్షి నెట్‌వర్క్



కొణిజర్ల: పెద్దగోపతిలో వైఎస్ జగన్ చిత్రంతో తయారు చేసిన కేక్



మధిర: అన్నదానం చేస్తున్న వైసీపీ నాయకులు



వైరా: అయ్యప్ప మాలధారులకు పండ్లు పంపిణీ చేస్తున్న రామకృష్ణ



కల్లూరురూరల్: స్వీట్లు పంపిణీ చేస్తున్న నాయకులు



చింతకాని: రామకృష్ణాపురంలో కేక్ కట్ చేస్తున్న అభిమానులు



సత్తుపల్లిరూరల్ : విద్యార్థులకు స్వీట్లు, పండ్లు పంపిణీ చేస్తున్న శ్రీరామ వెంకటేశ్వరరావు



వేంసూరు: మర్లపాడులో సంబురాలు జరుపుతున్న నాయకులు, అభిమానులు



తల్లాడ: అన్నారుగూడెంలో..



వైరారూరల్: దాచాపురంలో..



కల్లూరులో..

జయహో జగనన్న..



జగన్ చిత్రపటానికి పాలాభిషేకం చేస్తున్న అభిమానులు

సత్తుపల్లి: ఏపీ మాజీ ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి పుట్టినరోజు సందర్భంగా సత్తుపల్లి బస్టాండ్ సెంటర్‌లో శనివారం కేక్ కట్ చేసి సంబురాలు నిర్వహించారు. ప్రభుత్వాస్పత్రి నుంచి పాతసెంటర్ మీదుగా రింగ్ సెంటర్ వరకు మూడు కిలోమీటర్ల మేర డీజే పాటలు, యువకుల కేరింతలతో భారీ ర్యాలీ నిర్వహించగా జై జగన్.. జైజై జగన్ నినాదాలతో హోరెత్తించారు.

జమలాపురం ఆలయంలో ప్రత్యేక పూజలు

ఎర్రుపాలెం: మండలంలోని జమలాపురం ఆలయంలో జగన్మోహన్‌రెడ్డి పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో మనోజ్, ప్రణవ్ రెడ్డి, అభిమానులు పాల్గొన్నారు.



ఆలయంలో జగన్ పేరిట పూజలు చేస్తున్న నాయకులు, అభిమానులు